క్లుప్తంగా

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం



మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం నాగేశ్వరరావు

నందికొట్కూరు: ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎంతో సరక్షితమని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రయాణికులను క్షేమంగా గమ్యానికి చేర్చే బాధ్యత ఆర్టీసీ తీసుకుంటుందని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే వారి కోసం ప్రత్యేక గిఫ్ట్ స్కీమ్ తెచ్చామని తెలిపారు. ఫిబ్రవరి నెల 14వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు కొనసాగుతాయన్నారు. టౌన్ ఎస్ఐ హుసేన్ బాషా, డీఎం, కార్మికులు ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పాములపాడు: సంక్రాంతి పండగను పురస్కరించుకుని మండలంలోని లింగాల గ్రామంలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు మంగళవారం కమిటీ సభ్యులు బహుమతులు పంపిణీ చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన ప్రభావతి, రాణి, లావణ్యలకు టి.అశ్విని బహుమతులు అందజేశారు.

దివ్యాంగ చిన్నారులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న దృశ్యం

నందికొట్కూరు: పట్టణంలోని భవిత కేంద్రంలోని దివ్యాంగ పిల్లలకు పల్లె ప్రియాంక సేవా సమితి, పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్లను రిటైర్డు జడ్జి మోహన్‌రావు, పద్మ దామోదర్ పంపిణీ చేశారు. నందికొట్కూరు, పగిడ్యాల, మిడుతూరు మండలాలకు చెందిన డిజెబుల్ పిల్లలకు వీటిని అందించారు. ఒక్కొక్క మండలాలనికి రూ.3 వేల విలువ చేసే స్పోర్ట్స్ కిట్లను మంగళవారం అందజేశారు.

క్రీడాకారులకు టీ షర్టులు



టీ షర్టులు అందజేస్తున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్: మండలంలోని అల్లూరు గ్రామంలో కబడ్డీ క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేసినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్రనాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు , కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం



ఆర్థిక సహాయం అందజేస్తున్న పబ్బతి రవి

నందికొట్కూరు రూరల్: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పబ్బతి రవి అన్నారు. మంగళవారం ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు నాగటూరు గ్రామంలో చాతీనొప్పితో ఆదివారం మృతిచెందిన రామస్వామి కుటుంబానికి రూ. 15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, ఏసురత్నం ,చెన్నయ్య, దేవదాసు పాల్గొన్నారు.

దేశం చిన్న నాగలక్ష్మీరెడ్డి మృతి

వెలుగోడు: వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి సోదరుడుదేశం చిన్న నాగలక్ష్మీరెడ్డి (50) మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి, శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు రేగడగూడురు గ్రామానికి చేరుకొని ఆయన మతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, ఎంపీటీసీ బన్నూరు తోయ జనాభారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బన్నూరు అంకిరెడ్డి, నందిరెడ్డిగారి రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా సంక్రాంతి ఉత్సవాలు



మహానందీశ్వర దంపతులకు తిరుమంజన పూజలు



సీతారాముల వారి గ్రామోత్సవం

- మహానందీశ్వర దంపతులకు అభిషేకార్చనలు
- సీతారాముల వారికి గ్రామోత్సవం

మహానంది: మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా సోమవారం మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, ప్రధానార్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవాచనం జరిపించారు. అనంతరం శ్రీ కామేశ్వరి మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకార్చనలు, ఉత్సవవిగ్రహాలకు తిరుమంజన పూజలు చేశారు. రాత్రి స్వామి, అమ్మవార్లకు పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. కనుమ సందర్భంగా మంగళవారం శ్రీ సీతాసమేత రాముల వారికి విశేష అలంకరణ పూజలు చేపట్టారు. అనంతరం పర్యావరణ కేంద్రం వద్దకు తీసుకెళ్లి కొలువు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. మహానందిలో జరిగిన పార్వేట పరుగు పందెంలో సాకె తేజ, తిమ్మాపురంలో రాజేష్, బుక్కాపురంలో కొదమల రమేష్‌లు గెలుపొందారు. కార్యక్రమాల్లో ఏఈఓ వై.మధు, ఆలయ సూపరింటెండెంట్ ఓంకారం వెంకటేశ్వరుడు, సిబ్బంది పాల్గొన్నారు.

శివనందీశ్వరుడికి వైభవంగా గ్రామోత్సవం

బండిఆత్మకూరు మండలం ఓంకారం పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ గంగా, ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఈఓ నాగప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారికి రుద్రాభిషేకం చేపట్టినట్లు అర్చకులు తెలిపారు. అమ్మవారికి సహస్ర కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అలాగే బండి ఆత్మకూరు మండలంలో నవనందుల్లో ఒకటిగా విరాజిల్లుతున్న పురాతన క్షేత్రమైన కడమలకాల్వ గ్రామంలో వెలిసిన శివనంది ఆలయంలో సంక్రాంతి మహోత్సవాలు వైభవంగా జరిగాయి. శ్రీ పార్వతీ సహిత శివ నందీశ్వర స్వామి వారికి మంగళవారం గ్రామోత్సవం వైభవంగా జరిగింది.

ఊరూరా సంక్రాంతి సంబరాలు

ఆత్మకూరు: పట్టణంలోను, వివిధ గ్రామాల్లో సోమవారం సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముందు అందంగా రంగవల్లులను తీర్చిదిద్ది, గొబ్బెమ్మలతో, వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. పండుగ సందర్భంగా ప్రజలు సాంప్రదాయరీతిలో వేడుకలను జరుపుకున్నారు.

కరివేనలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

మండలంలోని కరివేన గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సహకార సొసైటీ అధ్యక్షులు సురేష్, మాజీ సర్పంచ్ రాణి బహుమతులను అందజేశారు. పట్టణంలోని అర్బన్‌కాలనీ, ఏకలవ్యనగర్, గొల్లపేటలో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. విజేతల వేదిక, లక్ష్మీ, రాజి, స్మృతి, ఐశ్వర్య, మణి, రంగమ్మ, లక్ష్మీ, అమ్ములు, లీలకు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, వెంకటేశ్వరరావు, రణధీర్ బహుమతులు అందజేశారు.



కరివేనలో ముగ్గుల పోటీలు

వెలుగోడు: మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో చిన్న, పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు నోముకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మోతుకూరు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా రథోత్సవం నిర్వహించారు. గాజులు మార్చుకుంటూ మహిళలు సందడి చేశారు. బోయ రేవుల గ్రామంలోని సుంకుల పరమేశ్వరి మాత ఆలయంలో భజన భక్త బృందానికి మకర సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా మంగళవారం వెలుగోడు గ్రామానికి చెందిన అక్షయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీ లాలం రమేష్ గుప్తా , వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలం ఉపాధ్యక్షుడు కాసరపు రామ్మోహన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీక్ నగర్‌లో సంక్రాంతి సంబరాలు

నందికొట్కూరు: పట్టణంలోని వాల్మీక్ నగర్‌లో సంక్రాంతి సంబరాలు సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు టౌన్ ఎస్ఐ హుసేన్‌బాషా, రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా న్యాయవాది వెంకటరాముడు, మహిళా నాయకురాలు లక్ష్మిదేవి, సునీత, భారతి వ్యవహరించారు.



మోతుకూరులో గాజులు కొనుగోలు చేస్తున్న మహిళలు



ఆత్మకూరులో ముగ్గులపోటీల విజేతలకు సీపీఎం ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

మిడుతూరు: మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి పర్వదిన వేడుకలు సోమవారం సాంప్రదాయబద్దంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం నుంచి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మేళతాళల మధ్య అశ్వవాహనంపై పారువేట మండపం వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను గజవాహనంపై ఆశీనులను చేసి పారువేట మండపం నుంచి గ్రామోత్సవం నిర్వహించారు.

మహానందిలో న్యాయమూర్తులు

మహానంది: అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బుజ్జప్ప కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం మహానందికి వచ్చారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. స్థానిక యాగశాలలో న్యాయమూర్తి దంపతులకు స్వామి అమ్మవారి ప్రసాదాలు అందించి వేదపండితుల ఆశీర్వచనం చేయించారు. అలాగే గుంతకల్లు సీనియర్ సివిల్ జడ్జి మంజుల, రైల్వే కోడూరు సీనియర్ సివిల్ జడ్జి అంజనా ప్రియదర్శిని వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలిసి మహానందికి వచ్చారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఓ మధుల ఆధ్వర్యంలో వారికి స్వాగతం పలికి పూజలు నిర్వహింపచేసి స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించారు.



మహానందిలో రైల్వేకోడూరు న్యాయమూర్తి

మహానందీశ్వరుడికి విరాళాలు

మహానంది దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద వితరణ కోసం మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి గ్రామానికి చెందిన నరసింగరావు, కుటుంబ సభ్యులు రూ. 5116, గో సంరక్షణ నిధికి రూ.5,000 విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఆలయం అభివృద్ధికి దాతల సహకారం ఎంతో ఉందని ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

కోళ్ల పందెం స్థావరంపై పోలీసుల దాడి



పాతచాబోలు గ్రామంలో కోళ్లపందేలు నిర్వహిస్తున్న దృశ్యం

జూపాడుబంగ్లా: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పాతచాబోలు గ్రామంలో సోమవారం నిర్వహించిన కోళ్లపందెం స్థావరంపై పోలీసులు దాడి చేసినట్లు ఎస్ఐ మారుతిశంకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు...పాతచాబోలు గ్రామంలో కోళ్లపందెం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు జూపాడుబంగ్లా ఎస్ఐ మారుతిశంకర్, ముచ్చుమర్రి ఎస్ఐ జయశేఖర్, వారి సిబ్బందితో మఫ్టీ డ్రస్సుల్లో వెళ్లి దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో కోళ్ల పందెం ఆడుతున్న 15మందిని పట్టుకోగా మిగిలిన వారు పరారైనట్లు వెల్లడించారు. వీరివద్ద నుంచి రూ.19వేల నగదుతో పాటు పందెం నిర్వహించిన స్థావరం నుంచి 40 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన 15మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మారుతిశంకర్ తెలిపారు. అలాగే పట్టుబడిన 40బైక్‌ల యజమానులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు.

వైభవంగా తాండవ మల్లేశ్వరస్వామి కల్యాణం

కొత్తపల్లి: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మండల కేంద్రంలో శ్రీ పార్వతీసమేత తాండవ మల్లేశ్వరస్వామి తిరునాలలో భాగంగా సోమవారం రాత్రి వార్ల, అమ్మవార్ల కల్యాణం కమనీయంగా జరిగింది. స్వామివార్లకు బిందెసేవ, రుద్రాభిషేకం, కుంకుమార్చన, ప్రదోషపూజ నిర్వహించారు. అనంతరం మకర సంక్రమణ పర్వణి పుణ్యకాలంలో స్వామి, అమ్మవార్లను పెళ్లికుమారుడు, పెళ్లికుమార్తెలు పట్టువస్త్రాలతో అలంకరించి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ పురోహితులు యాదవేని లక్ష్మీనరసయ్య శర్మ నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తుల విగ్రహాలను పల్లకీలో వేయించిపజేసి గ్రామ నలుమూలల మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.



కల్యాణ తంతు జరిపిస్తున్న ఆలయ పురోహితులు

కనుల పండుగగా ప్రభోత్సవం

మంగళవారం తాండవ మల్లేశ్వరుడి ప్రభోత్సవం కనుల పండుగగా జరిగింది. మంగళవారం పుష్య శుద్ధ పంచమి ఉపరిష్టిలు బిందెసేవ, రుద్రాభిషేకం, సభా పూజ, అన్నదాన సంతర్పణ, రాత్రి చెక్కభజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రభవాహనంపై వేయించిపచేసి గ్రామంలో ఊరేగించారు.

బీసీలు పోరాటాలకు సిద్ధం కావాలి

నందికొట్కూరు: బీసీలు రాజ్యాధికారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, జిల్లా అధ్యక్షులు కురుమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని జైకిసాన్ పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 18న తేదీన సాయంత్రం నాలుగు గంటలకు జమ్మి చెట్టు నుంచి బైక్ ర్యాలీ ప్రారంభిస్తునట్లు తెలిపారు. రథయాత్రను జయప్రదం చేసేందుకు బీసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. రవుతారన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు , అధికారులు హాజరుకావాలని కోరారు.

బుక్కాపురంలో వాలీబాల్ పోటీలు

మహానంది: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బుక్కాపురం గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గ్రామ జ్యోతి యువజన సంఘం అధ్యక్షుడు దమాల చందు, మాచవరపు శివరావు ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు జరిగాయి. పోటీలలో మొత్తం నాలుగు జట్లు పాల్గొన్నాయి. అబ్దుల్ టీం విజయం సాధించగా విజేతలకు రూ. 3116 రూపాయలు నగదు బహుమతి అందించారు. కామినేని ప్రసాద్, యువకులు పాల్గొన్నారు.

కరివేనలో నేడు 'వికసిత్ భారత్'

ఆత్మకూరు: మండలంలోని కరివేన గ్రామంలో బుధవారం వికాస్‌భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మోహన్‌కుమార్ తెలిపారు. కార్యక్రమానికి ఫైనాన్స్ సర్వీస్ డైరెక్టర్ సంజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్, మండల అధికారులు హాజ

నియోజకవర్గ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలోమంగళవారం నియోజకవర్గ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన గరీబ్‌నగర్ జట్టును ఎంపీడీఓ మోహన్‌కుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమంలో పీడీలు దేవానందం, శంకర్, సుదర్శనరావు, స్వామన్న, చెన్నమ్మ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు కుస్తీ ఎంపిక పోటీలు

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల జిల్లా అమెట్యూర్ రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ స్టేడియంలో జిల్లా స్థాయి కుస్తీ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం సెక్రెటరీ రాబర్ట్ మంగళవారం తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలను ఈ నెల 20, 21 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు పంపుతామన్నారు. క్రీడాకారులు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డుతో రావాలని జిల్లా రెస్లింగ్ సంఘం అధ్యక్షులు రమేష్ బాబు తెలిపారు. పురుషుల ఫ్రీస్టైల్, గ్రీకోలో విభాగాల్లో, మహిళల ఫ్రీ స్టైల్ విభాగాల్లో వివిధ బరువుల కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. మరింత సమాచారం కోసం 9676095979 నంబరును సంప్రదించాలన్నారు.

రమణీయం.. రథోత్సవం



ప్రాతకోటలో భక్తుల హర్ష ధ్వానాల మధ్య ముందుకు కదులుతున్న రథం



తరిగోపుల గ్రామంలో రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

పగిడ్యాల: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తూర్పు, పడమర ప్రాతకోట గ్రామాల్లో నిర్వహించిన అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర, నందీశ్వర స్వామి, నాగేశ్వరస్వామిల రథోత్సవ వేడుకలు సోమవారం రమణీయంగా సాగాయి. పురోహితులు రవితేజ శర్మ, రామయ్యలు శాస్త్రోక్తంగా రథాంగ హోమం జరిపించారు. గ్రామ ఆయకట్టు రథాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన అనంతరం అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర, నందీశ్వరస్వామి, గంగా పార్వతీ, నాగేశ్వరస్వామిల ఉత్సవ మూర్తులను రథంపై కొలువుంచగా భక్తులు రథాన్ని ముందుకు లాగారు. ఈ సందర్భంగా అల్లంపూర్ మాంటిస్సోరి విద్యార్థినులు ప్రదర్శించిన భరత నాట్యం ఆహుతులను ఆకట్టుకుంది. అలాగే రథం ముందు కళాకారులు మహేష్ ప్రదర్శించిన దశావతారాలకు భక్తులు ఫిదా అయ్యారు. సర్పంచ్ పిట్టల శేషమ్మ, వైస్ ఎంపీపీ బోరెల్లి శ్యామలమ్మ, మండల కో ఆప్షన్ సభ్యులు అస్లాంబాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉస్మాన్‌బాషా, మాజీ వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పలుచాని విజయ్‌మోహన్‌రెడ్డి, అంబటి శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీచెన్నకేశవ, శ్రీఅనంతనాగేశ్వర స్వామివార్ల రథోత్సవం

జూపాడుబంగ్లా: మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని తరిగోపుల గ్రామంలో సోమవారం సాయంత్రం శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి, శ్రీఅనంతనాగేశ్వరస్వామివార్ల రథోత్సవ వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రకరకాల పూలు, మామిడి తోరణాలతో స్వామివార్ల రథాన్ని అందంగా అలంకరించారు. శ్రీలక్ష్మీచెన్నకేశవ, అనంతనాగేశ్వర స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో దేదీప్యమానంగా అలంకరించి రథంపై ఆశీనులు గావించారు. అర్చకులు వేదమంత్రాలను పటిస్తుండగా రథానికి బలిహారతి నిర్వహించారు. కర్నూలు జిల్లా కోర్టు పీపీ వెంకటరెడ్డి, ఈఓ ఏడీ వెంకటరమణ, గ్రామపెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని ముందుకు లాగారు. అనంతరం గోవిందనామ స్మరణతో భక్తులు స్వామివారి రథాన్ని గ్రామ పురవీధుల్లో తిప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంవీ.క్రిష్టారెడ్డి, గోపాల్‌రెడ్డి, చిన్నకృష్టారెడ్డి, నాగేశ్వరరెడ్డి, బాలస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, ధర్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గద్వాల వృషభాల జయకేతనం

పగిడ్యాల: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పడమర ప్రాతకోట అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర, నందీశ్వరస్వామి దేవాలయంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సౌజన్యంతో అంతర్ రాష్ట్రస్థాయి న్యూ కేటగిరి విభాగం వషభాల బండలాగుడు పోటీలు నిర్వహించారు. పోటీల్లో తెలంగాణ రాష్ట్రం జోగుళాంబ గద్వాల జిల్లా గోర్లఖాన్ దొడ్డి వృషభాలు ప్రథమ విజేతగా నిలిచాయి. పోటీలను మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు ప్రారంభించారు. రెండో స్థానంలో కడప జిల్లా రంగసాయిపల్లె ఎం. వెంకటసుబ్బారెడ్డి ఎద్దులు, మూడో స్థానంలో కర్నూలు జిల్లా మాసామసీదు రమేష్‌నాయుడు వృషభాలు, నాల్గవ స్థానంలో పగిడ్యాల గ్రామానికి చెందిన కోరల గిరిజ ఎద్దులు, ఐదవ స్థానంలో వెలుగోడు అయూబ్ బాషా వృషభాలు నిలిచాయి. విజేతలైన వృషభాల యజమానులకు నగదు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, దాతలు ఖాసీంసాహెబ్, కట్టుబడి నూర్ బాషా, కుమ్మరి భూపాల్, గోకారిసాహెబ్, అస్లాం బాషా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణా తరగతులు

పగిడ్యాల: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై రెండు రోజులు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2024–25 వార్షిక ప్రణాళికను తయారు చేసేందుకు శిక్షణ ఇస్తారన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరు కావాలన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మిడుతూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరుకావాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు

మహానంది: గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసేందుకు రెండురోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివ నాగజ్యోతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ తిమ్మాపురంలోని ఏపీ మోడల్ పాఠశాలలో 17, 18వ తేదీల్లో శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. అలాగే బండిఆత్మకూరు మండలంలో ఈనెల 17 నుంచి 20 వరకు ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వాసుదేవ గుప్తా తెలిపారు.

కొనసాగుతున్న దీక్షలు

ఆత్మకూరు: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని మంగళవారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, అండ్ హెల్పర్స్ నాయకురాళ్లు మంజుల మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని కోరారు. అనంతరం నిరసన కార్యక్రమం కొనసాగించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాళ్లు పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయాలను కాపాడాలి

శ్రీశైలం: చెంచు గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాన్ని, కళలను కాపాడాలని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు వై ఆశీర్వాదం అన్నారు. స్థానిక మేకల బండలో మంగళవారం ఆయన మాట్లాడుతూ శ్రీశైలం మేకల బండ నివాసి కుడుముల మల్లేష్ చెంచు గిరిజన నైపుణ్యంతో వెదురు బొంగుల బద్దలతో వడ్డాణాలు, కమ్మలు, గాజులు పాపిడి బిళ్ల తయారు చేసి వారి కులదైవమైన శ్రీభ్రమరాంబా, మల్లికార్జునస్వామివారికి అలంకరించారన్నారు. ఇలాంటి కళాకారులను ఐటీడీఏ పీఓ, దేవస్థానం అధికారులు గుర్తించాలని వారిని ప్రొత్సహించాలని కోరారు. సంఘం నాయకులు కె.కులమయ్య, గోపాల్ నాయక్, రాజు నాయక్, అంకయ్య, గురవయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికోసం వెదురుతో తయారు చేసిన ఆభరణాలు

సుందరీకరణ పనులు త్వరలోనే పూర్తి

మహానంది: మహానందిలో సుందరీకరణ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు, నియోజకవర్గ నాయకుడు శిల్పా కార్తీక్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి సందర్భంగా సోమవారం ఆయన శ్రీ కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ మహేశ్వర రెడ్డిలతో చర్చించారు. అనంతరం ఓంకారం, కృష్ణనంది క్షేత్రాలకు వెళ్లి పూజలు చేపట్టారు. ఓంకారం చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ బండిఆత్మకూరు మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డిలు కార్తీక్‌రెడ్డికి స్వాగతం పలికారు.

శిల్పా కార్తీక్ రెడ్డికి అయోధ్య ఆహ్వానం

ఆత్మకూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డికి ఆత్మకూరు అయోధ్య రామజన్మ భూమి తీర్థ ట్రస్ట్ కమిటీ సభ్యులు రామవిగ్రహ ప్రతిష్ఠ ఆహ్వానపత్రికను అందజేశారు. అనంతరం పట్టణంలోని ఈడెన్‌గార్డెన్‌లో కేపీఎల్ టోర్నమెంట్‌లో భాగంగా మ్యాచ్‌ను కార్తీక్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మొమిన్ మన్సూర్‌అలీ కూతురు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సుల్తాన్, విజయ్‌చౌదరి, పువ్వాడ భాస్కర్, మొమిన్‌మునీర్‌బాష, జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహానంది ఆలయ ప్రాంగణంలో కార్తీక్‌రెడ్డి

రసవత్తరంగా కేపీఎల్

వెలుగోడు: వైఎస్ఆర్‌సీపీ నాయకుడు శిల్పా కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ రసవత్తరంగా సాగుతోంది. స్థానిక డిగ్రీ కాలేజీ మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం కార్తీక్ రెడ్డి సందర్శించారు. సెమీ ఫైనల్స్‌కు చేరిన ఇరు జట్ల క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. గండి పేట టీమ్, మోతుకూరు టీముల మధ్య జరుగుతున్న మ్యాచ్‌ను టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సర్పంచ్ జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, మండల కార్యదర్శి కే. రామ్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరు జట్టు విజయం

మహానంది: బండిఆత్మకూరు మండలం ఈర్నపాడు జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో జరిగిన కేపీఎల్ క్రీడా పోటీల్లో బండిఆత్మకూరు జట్టు మండల స్థాయి విజేతగా నిలిచింది. బండి ఆత్మకూరు, కడమలకాల్వ జట్లు తలపడగా కడమల కాలువ జట్టు 10 ఓవర్లకు 72 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన బండిఆత్మకూరు జట్టు కేవలం ఆరు ఓవర్లలోనే 73 పరుగులు సాధించి మండల స్థాయిలో విజేతగా నిలిచింది.